# Bharatiyuda

Singer: Vijaya Vipanchi

## TELUGU

భారతీయుడా భగత్ సింగ్ తమ్ముడా

అల్లూరి వారసుడా అద్వితీయుడా || 2 ||

అహరహము శ్రమియించు నీ దేశ ఖ్యాతి కొరకు

కణం కణం రగిలించు రతనాల సీమ కొరకు

నిద్రాణమైన శక్తి పురి విప్పుకొనే యుక్తి

తలవంచని తనయుడవై తల్లిని కాపాడరా || భారతీయుడా ||

తల్లి శిరము కాశ్మీరము తల్లడిల్లుతోందిరా

తనుమనధన మర్పించి తపించి ముందుకురకరా

ఉక్కు పిడికిలి నీవై ఉగ్ర రూపం నీవై

దుష్కర ముష్కర మూకల మర్ధన గావించరా || భారతీయుడా ||

మత రక్కసి విష కోరల మంటలు చెలరేగేరా

కసాయి కుటిల నీచత్వపు  పీచ మణచ కదలిరా

విజయమ్ము నీదిరా అపజయము లేదురా

శత్రు గుండెలను చీల్చు శతఘ్నివై  పేలరా  || భారతీయుడా ||

Generated by Vijayavipanchi